క్లుప్తంగా

నిరుపేదలకు సీఎం సహాయనిధి వరం



చెక్కులు పంపిణీ చేస్తున్న ప్రభాకర్

సదాశివపేట(సంగారెడ్డి): ఆర్థిక స్థోమతలేని నిరుపేదలకు సీఎం సహాయనిధి వరంలాంటిదని రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి పట్టణ, మండల పరిధిలోని పలువురు లబ్ధిదారులకు రూ.3,19,500ల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అర్హులైన వారు వైద్య చికిత్సల నిమిత్తం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షురాలు తొంట యాదమ్మ, సొసైటీ చైర్మన్ పబ్బతి రత్నాకర్ రెడ్డి, పట్టణ, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు చీలమల్లన్న, పెద్దగొల్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి వీరేశం, కొండాపూర్ మాజీ జెడ్పీటీసీ మల్లాగౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బేగరి సుధాకర్, సర్పంచ్‌లు కుమార్, కోడూరి రాములు, నరేశ్‌గౌడ్, సలావుద్దీన్, నాయకులు రామాగౌడ్, శంకర్, శ్రీశైలం, ప్రదీప్‌జైన్, ఖాజా, శ్రీధర్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మూడు లైబ్రరీల ఏర్పాటుకు ఉత్తర్వులు

జోగిపేట(అందోల్): అందోల్ నియోజకవర్గం పరిధిలోని నేరడిగుంట(అందోల్), వట్‌పల్లి, జోగిపేట సబ్‌జైల్‌లకు గ్రంథాలయాలను మంజూరు చేస్తూ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఉత్తర్వులను జారీ చేశారు. అందోల్ మండలంలోని నేరడిగుంట గ్రామంలో ఈనెల 20న రీడింగ్ రూంను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ చందులత మల్లప్ప తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అదే రోజున ఎమ్మెల్యే క్రాంతికిరణ్ చేతుల మీదుగా జిల్లా పరిషత్ పాఠశాల భవనాన్ని కూడా ప్రారంభించేందుకు అధికారులు సూచించారన్నారు. లైబ్రరీ కోసం ఆశాఖ వారు 100 పుస్తకాలను అందజేశారని, ప్రైవేట్ గదిని అద్దెకు తీసుకొని అందులో ఫర్నీచర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. నేరడిగుంటకు గ్రంథాలయాన్ని మంజూరు చేసినందుకు జిల్లా గ్రంథాలయం చైర్మన్ నరహరిరెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు. వట్‌పల్లిలో కూడా ఈనెల 20న ప్రారంభించాలని అందుకు అవసరమైన పుస్తకాలను పంపించినట్లు జోగిపేట ఇన్‌చార్జ్ లైబ్రేరియన్ రాజ్‌కుమార్ తెలిపారు. లైబ్రేరిని చూసుకునే వారి కోసం ప్రతీ నెల రూ.2 వేలు చెల్లిస్తామని అన్నారు.

మంత్రి శుభాకాంక్షలు

జోగిపేట(అందోల్): జాగృతి రాష్ట్ర కార్యదర్శి మఠం భిక్షపతి ఆదివారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావును కలిశారు. అతని పుట్టినరోజు సందర్భంగా మంత్రి భిక్షపతికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే హైదరాబాద్‌లో ఎంపీ బీబీ పాటిల్, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డితో పాటు పలువురు సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

పటాన్‌చెరు టౌన్: రక్తదానం చేసి మరొకరికి ప్రాణదానం చేయవచ్చని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధి సెంథన్ గ్రీన్ పార్క్ కాలనీలో భారత్ సేవా సహకార ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని, జ్యోతి వెలిగించి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఇలాంటి రక్తదాన శిబిరాలు మరిన్ని నిర్వహించి ఇతరులకు ఉపయోగపడాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం మధు ముదిరాజ్ ను నిర్వాహకులు సత్కరించారు. కార్యక్రమంలో రాధాకృష్ణ, బసవరాజు శ్రీనివాస్, రామ సుధాకర్ శర్మ, ప్రశాంత్ రెడ్డి, మహేందర్‌రెడ్డి, సర్వేశ్వర్ పాల్గొన్నారు.

గుబ్బడి సంగమేశ్వర ఆలయంలో పూజలు

ఝరాసంగం(జహీరాబాద్): మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామ శివారులోని గుబ్బడి సంగమేశ్వర ఆలయంలో ఆదివారం అమావాస్యను పురస్కరించుకొని ఆలయంలోని జలలింగానికి అభిషేకం, మహా మంగళహారతి తదితర పూజలు చేశారు. బర్దీపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి 108 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్ హాజరై భక్తులకు సూచనలు అందించారు.

రోడ్డును వేయాలి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ఈదులనాగులపల్లి గ్రామం నుంచి శ్మశాన వాటిక రోడ్డును అధికారులు వెంటనే అభివృద్ధి చేయాలని, లేని పక్షంలో గ్రామస్తులందరమూ కలిసి రోడ్డును అభివృద్ధి చేసుకుంటామని కౌన్సిలర్ శంషాబాద్ రాజు అన్నారు. ఆదివారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులనాగులపల్లిలో గ్రామస్తులతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. శంషాబాద్ రాజు మాట్లాడుతూ, ఈ మార్గంలో ప్రజలు 80 ఏళ్లలకు పైగా రాకపోకలు సాగిస్తున్నారని వివరించారు.

దాహార్తిని తీరుస్తున్న 'మిషన్ భగీరథ'

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): దేశంలో ఎక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికీ రక్షిత తాగునీటి అందిస్తున్నారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం రామచంద్రాపురం పట్టణంలో తెలంగాణ అవతరణ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంచినీటి పండగను నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలు తాగునీటి కోసం దూరప్రాంతాలకు వెళ్లి తీసుకొని రావల్సిన పరిస్థితి ఉండేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడ లేనివిధంగా రూ.43,791కోట్ల నిధులతో లక్షా 39వేల కిలోమీటర్‌ల పైపులైన్ వేసి మిషన్ భగీరథ కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు. నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నారని చెప్పారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తొమ్మిది భారీ రిజర్వాయర్‌ల నిర్మాణం వేగవంతంగా జరుగుతోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరికీ సురక్షిత తాగునీటిని సరఫరా చేస్తున్నారని సీఎంను కేంద్ర ప్రభుత్వం సైతం ప్రశంసించిదని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌లు పుష్పనగేష్, సింధు ఆదర్శ్‌రెడ్డి, మెట్టు కమార్ యాదవ్, జెడ్పీటీసీ సభ్యులు సధాకర్ రెడ్డి, బొల్లారం మున్సిపల్ చైర్‌పర్సన్ రోజా బాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఉపకమిషనర్ పాల్గొన్నారు.

సంగారెడ్డి టౌన్: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మంచినీళ్ల పండుగను సంగారెడ్డి మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. మహిళలు, ప్రజాప్రతినిధులు నీటి బిందెలతో గ్రామాలలో ర్యాలీగా నిర్వహించి మంచినీటి సంబురాలను జరుపుకున్నారు. మహిళలు బిందెలతో నీటితో నింపి కార్యక్రమాలు చేశారు. కార్యక్రమాలలో ఆయా గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు, మహిళా సంఘాల నాయకులు వార్డు సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సర్పంచ్ లావణ్య ఆధ్వర్యంలో...

జిన్నారం(పటాన్‌చెరు): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిన్నారం, గుమ్మడిదల మండలాల్లోని అన్ని గ్రామాల్లోనూ నీటి దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. జిన్నారంలో సర్పంచ్ లావణ్య ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న మంచినీటి ట్యాంకు వద్ద ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టారు. శివానగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ పాల్గొన్నారు. గుమ్మడిదల మండలంలోని వీరన్నగూడెంలో జరిపిన వేడుకల్లో ఎంపీపీ ప్రవీణ, జెడ్పీటీసీ సభ్యుడు కుమార్‌గౌడ్, మండలాధ్యక్షుడు హుస్సేన్ పాల్గొన్నారు. రాష్ట్రంలో నీటి విప్లవం జరిగిందని, ప్రజలకు ఎలాంటి నీటి సమస్యలు లేకుండా సీఎం కేసీఆర్ చర్యలు తీసుకున్నారని నాయకులు అన్నారు.

హత్నూర(సంగారెడ్డి): హత్నూర మండలంలో మంచినీళ్ల పండగను ఘనంగా నిర్వహించారు. మహిళలు ప్రజాప్రతినిధులు నీటి బిందెలతో గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి మంచినీటి సంబరాలను జరుపుకున్నారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు, మహిళా సంఘాల నాయకులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట(అందోల్): దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అందోల్ మండలంలోని ప్రతీ గ్రామంలో నీటి పండగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో మహిళలు బిందెలను ఎత్తుకొని వాటర్ ట్యాంక్‌ల వద్దకు ఊరేగింపుగా వచ్చారు. పోతిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామంలో ఎంపీడీఓ సత్యనారాయణ పాల్గొన్నారు. కన్‌సాన్‌పల్లి గ్రామంలో ఎంఈఓ కృష్ణ, గ్రామ సర్పంచ్ యాదాగౌడ్‌లతో పాటు పలువురు ర్యాలీలో పాల్గొన్నారు. నేరడిగుంట గ్రామంలో సర్పంచ్ చందులత మల్లప్ప, ఎంపీటీసీ కృష్ణాగౌడ్‌లతో పాటు మహిళలు పాల్గొన్నారు.

జహీరాబాద్: మున్సిపాలిటీలో నిర్వహించిన మంచినీళ్ల పండగలో ఆర్డీఓ వెంకారెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, డీఈఈ దీప్‌చంద్, ఇంజనీర్ సత్యనారాయణ, మెప్మా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఝరాసంగం(జహీరాబాద్): మండల కేంద్రమైన ఝరాసంగంతో పాటు కక్కర్‌వాడ, కుప్పానగర్, ప్యారవరం, కొల్లూర్ తదితర గ్రామాల్లో మంచి నీటి పండగ సంబురాలు నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నీటి సరఫరా సిబ్బందిని సన్మానించారు.



హనుమాన్‌నగర్‌లో..



జిన్నారం: వీరన్నగూడెంలో ఎంపీపీ, జెడ్పీటీసీ



హత్నూరలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు



నారాయణఖేడ్: మహిళలతో కలిసి నీళ్ల బిందెల ప్రదర్శనలో ఎంపీపీ చాందీబాయి



జోగిపేట(అందోల్): కన్‌సాన్‌పల్లి గ్రామంలో..



న్యాల్‌కల్(జహీరాబాద్): చీకుర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



ఝరాసంగం(జహీరాబాద్): భోజ్యానాయక్ తండాలో వాటర్‌మెన్‌ను సన్మానిస్తున్న అధికారులు



కల్హేర్(నారాయణఖేడ్): భగీరథ సంబరాల్లో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ రాఘవరెడ్డి



జహీరాబాద్: ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్, మెప్మా సిబ్బంది

సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి



నూతన విద్యుత్ లైన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

హత్నూర(సంగారెడ్డి): గ్రామాల్లో చిన్న సమస్య కూడా ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పరిష్కారానికి కృషి చేస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పల్పనూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి హత్నూర మండలానికి 50లక్షల రూపాయలతో నూతనంగా వేసిన విద్యుత్ లైన్‌ను ఎమ్మెల్యే మదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కంది నుంచి వచ్చే విద్యుత్ ద్వారా హత్నూర మండలానికి 24 గంటలు ఎలాంటి సమస్య లేకుండా విద్యుత్ రానుందన్నారు. నర్సాపూర్ నుంచి కూడా మండలానికి విద్యుత్ సరఫరా అవుతుందని రెండు దిక్కుల నుంచి మండలానికి విద్యుత్ సరఫరా కావడంతో విద్యుత్ సమస్య పూర్తిగా తీరనుందన్నారు. రైతులకు సాగు చేసుకోవడానికి విద్యుత్ సరఫరాతో పాటు గృహ వినియోగానికి సైతం ఇక నుంచి హత్నూర మండలానికి సమస్య ఉండదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నర్సింలుయాదవ్, నర్సాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మెదక్ జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు మనసూర్ అహ్మద్, విద్యుత్ జోగిపేట డీఈ శ్రీనివాస్, జోగిపేట ఏడీ శ్రీనివాస్, ట్రాన్‌కో ఏడీ ప్రకాశ్, ఏఈ విజయ్‌కుమార్, ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, విటల్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, సర్పంచ్ కవితఆంజనేయులు, హత్నూర మండల యూత్ ప్రెసిడెంట్ కిషోర్, నాయకులు శ్రీనివాస్, మధు, శంకర్, నర్సింగ్‌రావు, యాదగిరితో పాటు పలు గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

వట్‌పల్లి(అందోల్): బాసరా ట్రిపుల్ ఐటీలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న వడ్ల దీపిక కుటుంబాన్ని అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ పరామర్శించారు. ఆదివారం మండల పరిధిలోని గౌరైకల్‌లోని నివాసానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, విద్యార్థి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అధైర్య పడొద్దని అండగా ఉంటానన్నారు. ఆయన వెంట రైతుబంధు మండల అధ్యక్షుడు అశోక్‌గౌడ్, నాయకులు బస్వరాజు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలి



మాట్లాడుతున్న నాయకులు

జహీరాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలు, రైతులకు చేసిందేమిలేదని ఎంపీపీ ఎస్.గిరిధర్‌రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కె.నర్సింహారెడ్డిలు విమర్శించారు. ఆదివారం జహీరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన లీడర్ షిప్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేయాల్సిన అవసరం వచ్చిందన్నారు. ధరణి పోర్టల్‌తోజహీరాబాద్ నియోజకవర్గంలో 13వేల ఎకరాల భూ సమస్యలు రైతులు ఎదుర్కొంటున్నారన్నారు. దీంతో రైతులు తీవ్ర కష్టాలపాలవుతున్నారని, బ్యాంక్ రుణాలు లభించని దుస్థితి ఏర్పడిందన్నారు. త్వరలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలకు పూనుకుంటామన్నారు. సమావేశంలో ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, రామలింగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కండెం నర్సింహులు, నాయకులు గాల్‌రెడ్డి, హబీబ్‌జానీ, సామెల్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎన్ఎస్‌యూఐ, కిసాన్‌సెల్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడి అంత్యక్రియలు పూర్తి

సంగారెడ్డి మున్సిపాలిటీ: పట్టణంలోని 9వ వార్డు గొల్లగూడెంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు కర్కం శ్రీశైలం యాదవ్ తండ్రి బాలమల్లయ్య మరణించారు. ఆయన అంత్యక్రియలు ఆదివారం నిర్వహించారు. అంత్యక్రియల్లో కౌన్సిలర్ లాడే మనీలా మల్లేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొన్న శంకర్ రెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి, నేతలు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా యువత నిలవాలి



యువకులతో నీలం మధు

జిన్నారం(పటాన్‌చెరు): నిరుపేదలకు అండగా ఉండి, వారి సమస్యల పరిష్కారంలో యువత భాగస్వామి కావాలని చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ఆకాంక్షించారు. దేశానికి వెన్నెముక యువత అని, వారు అన్ని రంగాల్లోనూ రాణించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఎస్సీ బస్తీకి చెందిన యువకులు ఆదివారం మధు ఆధ్వర్యంలో ఎన్ఎంఆర్ యువసేనలో చేరారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఎన్ఎంఆర్ ఆధ్వర్యంలో అన్ని వర్గాల యువతకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో యువకులు శంకర్, శ్రీనివాస్, శ్రీను, లోకేష్, మూర్తి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ బ్యాటిళ్లలో భగీరథ నీళ్లు ఇవ్వండి

సర్పంచ్ స్వప్న



మాట్లాడుతున్న సర్పంచ్ స్వప్న

మునిపల్లి(అందోల్): మిషన్ భగీరథ నీళ్లను వాటర్ బాటిళ్లలో ఏర్పాటు చేయించేలా సీఎం కేసీఆర్‌ను సార్‌కు ఒప్పించాలని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, జిల్లా కలెక్టర్ శరత్‌ను బుస్సారెడ్డిపల్లి సర్పంచ్ స్వప్న కోరారు. ఆదివారం మండలంలోని బుస్సారెడ్డిపల్లి గ్రామ శివారులో మంచినీళ్ల పండగ నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ.. భగీరథ ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్ ద్వారా నీళ్ల సరఫరా చేసినట్లే వాటర్ బాటీళ్లలో కూడా భగీరథ వాటర్ బాటిళ్లను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ మంజూశ్రీ జైపాల్‌రెడ్డి, ఎంపీపీ శైలజా శివశంకర్, జెడ్పీటీసీ మీనాక్షి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు



కేంద్ర మంత్రిని సన్మానిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

జహీరాబాద్‌టౌన్: జహీరాబాద్ పట్టణానికి ఆదివారం వచ్చిన కేంద్ర మత్స్య, పాడిపరిశ్రమ, పశుసంవర్ధక శాఖ మంత్రి పురుషోత్తం రూపాలను ముదిరాజ్ సంఘం నాయకులు సన్మానించారు. పట్టణానికి వచ్చిన మంత్రి తపస్ ఉపాధ్యాయ సంఘం నాయకుడు గోపాల్ ఇంటిలో భోజనం చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు నారాయణ, బరూర్ దత్తాత్రి, సంగప్ప, సురేందర్, గోపాల్, రాజు, రవి, మచ్చేందర్, మల్లికార్జున్, సతీశ్ తదితరులు మంత్రిని సన్మానించారు. మత్స్యకారులకు భారీగా నిధులు కేటాయించి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయడంపై మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

జహీరాబాద్: ఎస్సీ వర్గీకరణ అంశంపై ఇచ్చిన వినతిపత్రాన్ని తన శాఖ పరిధిలోనిది కాకపోయినా ఆ పత్రాన్ని సంబంధిత శాఖ మంత్రి వీరేంద్రకుమార్ ఖతిక్‌కు పంపడంపై పశుసంవర్ధక శాఖ మంత్రి పురుషోత్తం రూపాలకు ఎమ్మార్పీఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయమై తగు చర్యలు తీసుకునేలా చూడాలని ఆయన మంత్రిత్వ శాఖ తరఫున లేఖను పంపడం మంత్రి రూపాల పనితనానికి నిదర్శనమని ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఆదివారం ఈ మేరకు ఆయా సంఘాల నాయకులు మంత్రిని కలిసి కృతజ్ఞతలు చెప్పారు.

ప్రారంభమైన దుద్యాల రోడ్డు పనులు

సాక్షి ఎఫెక్ట్

వట్‌పల్లి(అందోల్): ఎట్టకేలకు దుద్యాల రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. మండల కేంద్రమైన వట్‌పల్లి నుంచి దుద్యాలకు వెళ్లే రోడ్డు నిర్మాణానికి సంబంధించి 2021లో రూ.171.86 లక్షల నిధులను మంజూరు చేసి పనులను ప్రారంభించారు. కాంట్రాక్టర్ రోడ్డుపై కంకరవేసి వదిలేయడంతో ఆ రోడ్డుపై ప్రయాణించిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్డు దుస్థితిపై ఇటీవల ఎన్నాళ్లీ నత్తనడకన అనే శీర్షికతో కథనాన్ని ప్రచురితమైంది. దీంతో ఆదివారం రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. దీంనిపై అటువైపుగా వెళ్లే గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సాక్షికి ధన్యవాదాలు తెలియజేశారు.



రోడ్డు పనులు నిర్వహిస్తున్న దృశ్యం

'సమస్యలపై ప్రశ్నిస్తే బెదిరించడం సరికాదు'



మాట్లాడుతున్న పార్టీ మండలాధ్యక్షుడు రమేశ్‌జ్యోషి

వట్‌పల్లి(అందోల్): ప్రజా సమస్యలను ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నించే హక్కు ప్రతిపక్షాలకు ఉందని, ప్రశ్నించిన వారిని బెదిరించడం సరికాదని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమేశ్‌జ్యోషి అన్నారు. ఆదివారం వట్‌పల్లిలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొనేందుకు వస్తున్న ఎమ్మెల్యేకు దుద్యాల రోడ్డు విషయమై విన్నవించేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌ను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేయడం హేయమైన చర్య అన్నారు. పోలీసు అధికారులు ప్రభుత్వానికి వత్తాసు పలుకద్దన్నారు. అభివృద్ధి విషయమై సోషల్‌మీడియా ద్వారా ప్రశ్నించిన సోషల్ మీడియా కార్యకర్తలను బెదిరించడం సరికాదన్నారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు దిగంబర్‌రావు, మాజీ సర్పంచ్‌లు సంగారెడ్డి, అశోక్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ శంకరప్ప, నాయకులు శంకర్, వెంకట్‌రావు పాటిల్, మహిపాల్‌రెడ్డి, సోషల్‌మీడియా కోఆర్డినేటర్ వినోద్, గోరిల్ల మల్లేశం పాల్గొన్నారు.

ఉత్సాహంగా మంచినీళ్ల పండగ

సంగారెడ్డి మున్సిపాలిటీ: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం మంచినీళ్ల పండగ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి రవి, వైస్ చైర్మన్ శంకరి లతా విజయేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ప్రభుత్వ బోర్డు తొలగించి స్థలం కబ్జా**

సంగారెడ్డి టౌన్: ప్రభుత్వ బోర్డును తొలగించి మరి ఆక్రమణదారులు ప్రభుత్వ భూమి కబ్జా చేస్తున్నారని రాజంపేట కాలనీవాసులు ఆరోపించారు. పోచమ్మ గుడి వద్ద ప్రధాన రహదారికి అనుకొని ఉన్న సర్వే నంబర్ 374లోని ప్రభుత్వ భూమి కబ్జా చేస్తున్న ప్రైవేట్ వ్యక్తులపై గత సంవత్సరం క్రితం రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారని గుర్తుచేశారు. అప్పట్లో స్పందించిన తహసీల్దార్ ఈ భూమి ప్రభుత్వానికి చెందిందని బోర్డు పెట్టారన్నారు. ప్రభుత్వ బోర్డును తొలగించి మరి ఆక్రమణదారులు ప్రభుత్వ భూమి కబ్జా చేస్తున్నారని విమర్శించారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న ప్రైవేట్ వ్యక్తుల నుంచి కాపాడి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్

సంగారెడ్డి టౌన్: ఆదాయ, కుల, నివాస ధ్రువపత్రాలు పొందడానికి లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఉండడానికి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్టు సంగారెడ్డి తహసీల్దార్ విజయ్ కుమార్ తెలిపారు. ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశామని కొన్ని కారణాలతో సర్వర్ సరిగా రావడం లేదని, ధ్రువపత్రాలు ఇవ్వడానికి దళారులు ఏర్పడి డబ్బులు వసూలు చేస్తున్నట్టు తెలిసింది. ప్రజలు అలాంటి వారిని నమ్మకుండా ధ్రువపత్రాలను కౌంటర్ వద్ద ఇవ్వాలన్నారు.

◆ **మన్‌కీబాత్ వీక్షించిన బీజేపీ శ్రేణులు**

జిన్నారం(పటాన్‌చెరు): ప్రధాని మోడీ ఆధ్వర్యాన రేడియోలో ఆదివారం ప్రసారమైన మన్‌కీ బాత్ 102వ ఎపిసోడ్‌ను ఆయా గ్రామాల్లో బీజేపీ నాయకులు వీక్షించారు. ఈ కార్యక్రమం చూడడం సంతోషంగా ఉందని, మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతుందని నాయకులు అన్నారు.

◆ **భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన**

జహీరాబాద్‌టౌన్: జహీరాబాద్ పట్టణంలోని రాచన్నపేట ప్రాంతంలో నగర సంకీర్తన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నాలుగు నెలల నుంచి ప్రతీ ఆదివారం నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతి వారం ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఈ వారం రాచన్నపేటలోని భవానీ మందిరం తదితర పరిసర ప్రాంతంలో నగర సంకీర్తన నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు భజనలు చేస్తూ కీర్తనలు ఆలపిస్తూ పాదయాత్ర నిర్వహించారు. ఆటపాటలతో భగవంతుడిని కీర్తించారు. మహిళలు, పిల్లలు కూడా పాల్గొని సందడి చేశారు.

◆ **పరామర్శ**

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): బాణామతి చేశారంటూ చెట్టుకు వేలాడదీసి దాడి చేసిన ఘటనలో కొల్కూర్ గ్రామానికి చెందిన ముత్తంగి యాదయ్య దంపతులు గాయపడిన విషయం విధితమే. ఆ కుటుంబాన్ని ఆదివారం కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిమేల మాణిక్, జిల్లా అధ్యక్షుడు అశోక్ బృందంతో కలిసి పరామర్శించారు. ఈ అమానుష ఘటనను కేవీపీఎస్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకొని బాధితులకు రక్షణ కల్పించాలని, దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అశోక్, మండల అధ్యక్షుడు మల్లేశం, నాయకులు పాల్గొన్నారు.

◆ **బీఆర్ఎస్‌లో చేరిక**

పుల్‌కల్(అందోల్): సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో మండలంలోని లక్ష్మీసాగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దీంతో వారికి అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

◆ **ప్రత్యేక పూజలు**

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ రానున్న ఎన్నికల్లో ఘనం విజయం సాధించాలని కోరుతూ ఆయన అభిమానులు ఆదివారం శ్రీజోగులాంబ అమ్మవారి అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎంఆర్ యువసేన నాయకుడు తలారి మధుసూదన్ ముదిరాజ్ మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజాసేవ చేస్తున్న నీలం మధు ముదిరాజ్ రానున్న ఎన్నికలో గెలవాలని అమ్మవారికి పూజ చేసినట్లు తెలిపారు.

◆ **ఎమ్మెల్యే పరామర్శ**

జహీరాబాద్: మాజీ కౌన్సిలర్ జహంగీర్‌ను ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు పరామర్శించారు. ఆదివారం జహంగీర్ తల్లి మరణించిన విషయం తెలుసుకొని ఆయనను పరామర్శించి ఓదార్చారు. జహంగీర్‌ను పరామర్శించిన వారిలో మైనార్టీ కమిషన్ సభ్యుడు ఎం.డి.తన్వీర్, డీఆర్‌యూసీసీ సభ్యుడు షేక్ ఫరీద్, బీఆర్ఎస్ నాయకులు జి.గుండప్ప, అబ్దుల్లా, మోతిరాం, యూనూస్, కాశీనాథ్, అక్రమ్, జమీల్, మహ్మదలీతో పాటు కాంగ్రెస్, ఎంఐఎం నాయకులు ఉన్నారు.

◆ **ఉత్తమ అవార్డులు**

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యా రంగానికి సేవ, ప్రతిభ చూపిన వారిని జిల్లా స్థాయి ఉత్తమ అవార్డులకు ఎంపిక చేయడం జరిగిందని మండల విద్యాధికారి అంజయ్య ఆదివారం తెలిపారు. ఉత్తమ దాతగా ఎన్ఆర్ఐ రవీందర్ రెడ్డి, ఉత్తమ ఉపాధ్యాయురాలిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూర్ లో విధులు నిర్వహిస్తున్న సుమలత రెడ్డిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా పదో తరగతిలో 10 జీపీఏ సాధించిన బీసీ గురుకుల పాఠశాల సదాశివపేట పాఠశాలకు చెందిన అక్షిత, దివ్య, తులసి, మైనారిటీ గురుకుల పాఠశాలకు చెందిన వెంకట చైతన్యను జిల్లా స్థాయి ఉత్తమ అవార్డులు ఎంపికైనట్లు తెలిపారు. వీరికి ఈనెల 20వ తేదీన విద్యా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అవార్డులను అందజేస్తారన్నారు.

◆ **అపూర్వ సమ్మేళనం**

సంగారెడ్డి: మండలంలోని నేరడిగుంట ఉన్నత పాఠశాలలో 2002 - 03 పదో తరగతి బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పాఠాలు బోధించిన గురువులకు ఎంఈఓ బి. కృష్ణ, అసిఫ్, మల్లయ్య, సాయిబాబా, ఈశ్వర్ ప్రసాద్, మోహన్‌రెడ్డి, మోహన్ నాయక్, ఆదిలక్ష్మి, లలిత, భాస్కర్లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.